# కొత్త వేదిక

## ఏకతాటిపైకి 10 పార్టీలు ❒ తృతీయకూటమికి సంకేతాలు

## చేతులు కలిపిన వామపక్షాలు, తెదేపా, బీఎస్పీ

## సై అన్న ఆర్ఎల్డీ ❒ దేవెగౌడ మద్దతు

## మాయావతి ఇంట్లో అల్పాహార విందు

## కేసీఆర్ హాజరు ❒ సమన్వయ సంఘం ఏర్పాటు

## ఆగస్టులో ఢిల్లీలో భారీ సభ ❒ సెప్టెంబరులో ఆంధ్రాలో

## యూపీఏపై దేశవ్యాప్త నిరసనకు నిర్ణయం



**బుధవారం ఢిల్లీలో విలేఖరుల సమావేశంలో పాల్గొన్న మాయావతి, చంద్రబాబు, దేవెగౌడ, ప్రకాశ్ కారత్, ఎ.బి.బర్ధన్**

**న్యూఢిల్లీ, న్యూస్‌టుడే:** కొత్త రాజకీయ వేదికకు బీజం పడుతోంది. కాంగ్రెస్, భాజపాలను వ్యతిరేకించే పార్టీలన్నీ పునరేకీకరణకు కదులుతున్నాయి. యూపీఏ సర్కారుకు వ్యతిరేకంగా బహిరంగంగా సమర సన్నాహాలు మొదలయ్యాయి. ఇందుకు సంబంధించిన తొలి అంకం బుధవారం బీఎస్పీ అధినేత్రి, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి ఇంట ఆవిష్కృతమయింది. "కాంగ్రెస్, యూపీఏ, ఎన్డీయేలకు మేము నిజమైన ప్రత్యామ్నాయం. రాబోయే రోజుల్లో మేమే నంబర్ 1." అని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం మాయావతి ఇంట్లో సమావేశం అనంతరం విలేకర్ల సమావేశంలో చెప్పడం ద్వారా ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటుపై స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఆర్ఎల్డీ నేత అజిత్‌సింగ్ కూడా తృతీయ ప్రత్యామ్నాయం దిశగా కదులుతున్నట్లు సంకేతాలిచ్చారు.

మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం లోక్‌సభ 'విశ్వాసం' పొందిన 12 గంటల్లోనే 10 పార్టీలు మాయావతి ఇంట సమావేశమై విశ్వాస తీర్మానం వ్యవహారంలో యూపీఏ వైఖరిని దునుమాడాయి. ఆ కూటమికి వ్యతిరేకంగా జాతీయవ్యాప్తంగా ప్రచారోద్యమం చేపట్టాలని నిర్ణయించాయి. రాజకీయ కార్యాచరణకు ఒక సమన్వయ సంఘాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాయి. బీఎస్పీ, వామపక్ష కూటమిలోని సీపీఎం, సీపీఐ ఫార్వార్డ్‌బ్లాక్ (ఎఫ్‌బీ), రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ(ఆర్ఎస్పీ), యూఎన్‌పీఏలోని తెదేపా, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ), జార్ఖండ్ వికాస్ మోర్చా(జేవీఎం); ఆర్ఎల్‌డీ, జేడీ(ఎస్) నేతలు

(మిగతా 2లో)